ఆంధ్రప్రదేశ్ లో విశాఖ జిల్లాలోని సింహాచలం దేవస్థానంలో 945కిలోల నెయ్యిని సీజ్ చేసినట్లు ఆహార భద్రతాధికారులు | 1

నారద వర్తమాన సమాచారం

విశాఖజిల్లా:

సింహాచలం దేవస్థానంలో నెయ్యి సీజ్

ఆంధ్రప్రదేశ్ లో విశాఖ జిల్లాలోని సింహాచలం దేవస్థానంలో 945కిలోల నెయ్యిని సీజ్ చేసినట్లు ఆహార
భద్రతాధికారి అప్పారావు వెల్లడించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో దేవాలయంలో తనిఖీలు చేశామని ఆయన తెలిపారు. సీజ్ చేసిన
నెయ్యి ఏలూరు జిల్లా రైతు డెయిరీ నుంచి సరఫరా అయ్యిందని శాంపిల్స్ కోసం ల్యాబ్ కు పంపించామని వివరించారు. లడ్డూ తయారీలో వాడే ఇతరపదార్థాలను కూడా ల్యాబ్ కు పంపామని పేర్కొన్నారు.